





# మూసీ

సాహిత్య సాంస్కృతిక చారిత్రక

చదివి దాచుకోదగిన ఏకైక తెలుగు మాసపత్రిక

సంపుటి : 27 సంచిక : 9
జులై - 2024
'క్రోధి' ఆషాఢ మాసం

ISSN 2457-0796

UGC APPROVED JOURNAL

సంపాదకులు (EDITOR)
సాగి కమలాకర శర్మ
SAGI KAMALAKARA SHARMA

సహ సంపాదకులు (ASSOCIATE EDITOR)
డా. దత్తయ్య అట్టెం
Dr. DATTAIAH ATTEM

Printed and Published by
B. MANOHARI

Type Setting at :
Kavyasree Graphics
Ph: 934 797 1177

Printed at : Sri Sai Process
Ph. 27563075

విడిప్రతి : 20/-
సంవత్సర చందా : 200/-
శాశ్వత సభ్యత్వం : 2500/-
(పది సంవత్సరాలు మాత్రమే)

చెక్కులు, డి.డి.లు 'మూసీ తెలుగు మాసపత్రిక' (MUSI Telugu Monthly Magazine) పేరుపై మాత్రమే పంపాలి.

వివరాలకు : మేనేజర్, మూసీ మాసపత్రిక,
2-2-1109/బికె - ఎల్ఐజి-10,
బతుకమ్మకుంట, బాగ్ అంబర్‌పేట, హైదరాబాద్
- 500 013 .. ఫోన్ : 934 797 1177
email : editormusi@gmail.com992

## ఈ సంచికలో ...

### వ్యాసాలు


అగ్నిధారయై కురిసిన దాశరథి కవిత్వం ... ప్రొఫెసర్ ఎస్వీ సత్యనారాయణ 7
భూమయ్య పరిశోధన - విమర్శ ... ఆచార్య బూదాటి వెంకటేశ్వర్లు 11
తెలంగాణ కథ - సమకాలీనత ... డా. ఎన్. రజని 17
మానస సరోవరంలో స్వర్ణహంస-ప్రతీకాత్మక కావ్య విశిష్టత...ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ 23
రామాయణం - సామాజిక నీతి ... డా. చిన్నం రాజారాం 27
మహాభారతం:'ధర్మ' ప్రశ్నలు - 'భీష్మ' సమాధానాలు-7 ... డా. అట్టెం దత్తయ్య 33
ప్రత్యేక తెలంగాణ సాధన - మహబూబ్ నగర్ జిల్లా కవుల పాత్ర ... పనిగిల్ల మల్లికార్జున్ 37
తెలంగాణ గిరిజన ఉద్యమాల్లో మహిళలు ... గుగులోతు పూల్ సింగ్ 42
తెలుగు సాహిత్యంలో లక్ష్మీస్తుతులు ... ఆర్. ధనలక్ష్మి 47
కొండవీటి సత్యవతి రచనలు - ప్రేమ ... ఆవుల రేణుక 51
ఆచార్య ఎస్వీ జోగారావు గారి వినూత్న సృష్టి - 'అడిగొప్పుల హొరుగాలి' ... ప్రొఫెసర్ వెలమల సిమ్మన్న 54

### సమీక్షలు

'కన్యాశుల్కం' రచనా నేపథ్యం - సరికొత్త చూపు ... ఘట్టమరాజు 58
స్వీకృతి ... 61

### కవితలు

పక్షుల వైవిధ్యాలు - డా. గన్నోజు శ్రీనివాసాచార్య - 5; తుకారాం అభంగం ... డా. మంత్రి శ్రీనివాస్ - 6; సాహిత్య తపస్వి - డా. తిరునగరి శ్రీనివాసాచార్య - 16; తండ్రిగారు ఎంతో ధన్యజీవి ... పసుపులేటి నరసింహారావు - 32; సగం మనిషి - గొర్రె సురేష్ బాబు - 57; గుడ్డ పేలికలు ... జానీ తక్కెడశిల - 60;



ఈ పత్రికలోని వ్యాసాలు, కథలు, కవితలు, అభిప్రాయాలు ఆ యా రచయితల సొంతమే కాని పత్రికకు ఆ అభిప్రాయాలతో ఎటువంటి సంబంధం లేదు.

*Printed, Published and Owned by :*
**B. MANOHARI,** 2-2-1109/BK-LIG-10, Bathukamma Kunta, Bagh Amberpet, Hyderabad - 500 013. Telangana.
*Office :* 2-2-1109/BK-LIG 10, Bathukammakunta, Bagh Amberpet, Hyderabad -13.
*Printed at* Sri Sai Process, 3-4-612/1, Narayanguda, Hyderabad - 500 029. Telangana.
*Editor :* **Dr. Sagi Kamalakara Sharma. RNI No. 37723/80**

ISSN 2457-0796
UGC CARE List Approved Journal
మూసీ మాసపత్రిక సంపుటి -27 : సంచిక - 9 (33) హైదరాబాద్ జులై : 2024

# మహాభారతం: 'ధర్మ' ప్రశ్నలు – 'భీష్మ' సమాధానాలు-7

**డా. అట్టెం దత్తయ్య**, సహాయాచార్యులు, ఎస్వీ కళాశాల, ఢిల్లీ విశ్వవిద్యాలయం. ఫోన్ : 9494715445

దానం అంటే తన ధనాన్ని గాని, ద్రవ్యాన్ని గాని ప్రతిఫలాపేక్ష లేకుండా దీనులకు, అవసరార్థులకు ఇవ్వడం. అమరకోశంలో – త్యాగం, విహాపితం, ప్రాదేశనం, అపవర్జనం మొదలైన పదమూడు అర్థాలున్నాయి. ఈ అర్థాలలో ప్రధానమైనవి : 'దానం అంటే నరకం నుంచి తరింపచేసేది. పుణ్యము ప్రతిపాదింపబడేది, పాపాన్ని తొలిగించేది. మీది జన్మమునకు మొలవ పెట్టబడేది' (అమరకోశం. పు.452) అని ఉంది. దానాన్ని ఉపనిషత్తులు అమృతత్త్వం అంటాయి. (త్యాగేనైకే అమృతత్వ మానుశుః) భగవద్గీతలో మానవుడు వదలకూడని మూడు పనులలో 'దానం' ఒకటిగా చెప్పబడింది. (యజ్ఞదాన తపః కర్మ న త్యాజ్యం...) వీటిని అష్ట, దశ, షోడశ దానాలుగా చెప్తారు. చతుర్విధ ఉపాయాలలో (సామ, దాన, భేద, దండ) దానం ఒకటి. దానాన్ని ప్రతి ఒక్కరు ఏదో ఒక రూపంలో ఇతరులనుంచి పొందుతారు. ఇస్తారు, కాని దాని గొప్పతనం, విధానం, ఫలం, పద్ధతి, బాధ్యతలను గుర్తించడం తక్కువ. ఈ విషయాలనే భారతం సవివరంగా – దానం ఎవరికి, ఎందుకు, ఏవిధంగా, ఎంత, ఏమి, ఎప్పుడెప్పుడు చేయాలి? ఎవరికి చేయకూడదు? అనే విషయాలను ధర్మరాజు అడిగిన ప్రశ్నలకు భీష్ముడుచెప్పిన సమాధానాలలో సంపూర్ణంగా తెలియజేసాడు.

ప్రశ్న: **దానం ఇవ్వడానికి ఉత్తములైన యోగ్యులు ఎవరు?** (అను.2.58)

భీష్ముడు దీనికి సమాధానం ఇలా చెప్పాడు. **"భోజనార్థుల దుష్టి బొందించు నతడును..."** (అను.2.59) ఆకలితో వచ్చిన వాళ్ళకు భోజనం పెట్టేవారు, దొంగలవల్ల అంతా పోగొట్టుకొన్నవారు, వ్రతం ఉద్యాపనం చెయ్యడంకోసం యాచించేవారు, గురువును, తల్లిని, తండ్రిని, భార్యను, పుత్రులను పోషించడం కోసం ధనం కావల్సినవారు, దీర్ఘవ్యాధిని పోగొట్టు కోవడం కోసం ప్రయత్నిస్తున్న వారు, ఎప్పుడూ భిక్షాటనతో జీవించే పాపంలేని విజ్ఞానులు – ఈ ఆరు విధాలవారు యోగ్యులు.

ప్రశ్న : **దానానికి ఎవరు పాత్రులు? (అను.2.50)**

ఉత్తమ ధర్మపరులూ, క్రోధంలేనివాళ్ళు, సత్యవంతులు, దాంతులూ, ధీరులు, స్వధర్మపరులూ, ఇంద్రియాలను జయించిన వాళ్ళూ, సర్వప్రాణులకీ మేలుచేసేవాళ్ళూ, లోభం లేనివాళ్ళూ, శుచిమంతులూ దానపాత్రులు. వేదాలు సాంగంగా చదువుకుని, షట్కర్మలూ నిష్ఠతో పాటించే తత్వవేదులైన విజ్ఞానవంతులకి చేసిన దానం వెయ్యిరెట్లవుతుంది.



మంచి పాండిత్యం, చక్కని ప్రజ్ఞా, ఉత్తమమైన శీలం, నడవడి కలవాళ్ళకి దానం చేస్తే వంశం వృద్ధిపొందుతుంది. యోగ్యుడైన విజ్ఞానవంతుడు ఒక్కడు సంతృప్తిపడినా చాలు, ముక్కోటి దేవతలూ సంతృప్తిపడతారు. మునులూ పితరులూ తృప్తి పడతారు. అందువల్ల మంచి విజ్ఞానిని వెతికి పిలుచుకువచ్చి దానమివ్వాలి అంటాడు భీష్ముడు.

ధర్మరాజు అడిగిన ఈ రెండు ప్రశ్నలు అందరినికి చాలా అవసరమైనవి. దానం ఇవ్వడం ఎంత ఉత్తమమైనదో ఎవరికీ ఇవ్వాలి అని తెలుసుకోవడం అంతకంటే గొప్పది. దానం ఇచ్చేవారు అనేకులు, అనేక రకాలుగా దర్శనమిస్తుంటారు. దానం ఇవ్వడం వెనకా కూడా ఏదో ప్రతిఫలాన్ని ఆశిస్తూ, తనవారికి, తనకు తెలిసిన వారికి, తన ప్రాంతం వారికి ఇలా పలు వంకలతో ఇస్తుంటారు. అత్యధికులు బ్రాహ్మణుడికి ఇవ్వడమే అసలైన దానంగా భావిస్తారు. భారతం మాత్రం అట్లాకాకుండా దానం ఎవరికీ చేయాలో ప్రత్యేకంగా కొందరిని ఎంపిక చేసింది. అందులో మొదటి సమాధానంలో ఆరు రకాల వారిని పేర్కొంది. ఆ ఆరు రకాల వారందరు అందరికీ అంగీకార యోగ్యులు. అన్నార్థులకు భోజనం పెట్టేవారికి చేసే దానం ఇంకొకరికీ ఆకలితీర్చబోతుంది. కొందరు వారి ధనాన్ని రకరకాలుగా మార్గాలలో పోగొట్టుకుంటారు. అన్నిటికీ వారు కారణం అయ్యి ఉంటారు, కాని దొంగలవల్ల పోగొట్టుకున్నవారికి వారు కారణం కారు. అట్లాగే దొంగలు పడి దోచుకున్నారంటే ఇంచుమించు పూర్తిగా పోతుంది. ఇట్లాంటి దయనీయ పరిస్థితిలో ఉన్నవారికి దానం ఇవ్వడం వల్ల ఒక కుటుంబానికి ధైర్యం ఇచ్చిన వారవుతారు. వ్రతం చేయాలనే జిజ్ఞాస ఉండి ధనం లేక యాచించి చేయడానికైన వెనుకాడనివారు ఆ వ్రతాన్ని ఎంత ప్రేమ, శ్రద్ధతో చేస్తున్నాడో ఊహించుకోవచ్చు. అట్లాంటి యాచకులు కనిపిస్తే వారికి దానం చేయడం మంచిది అంటుంది మహాభారతం. ధనం కలిగిన వారు కూడా సరిగ్గా చేయలేని పనిని ధనహీనుడు చేస్తే వారికి దానం